

# ఇదీ భారతం లేక మెంగివిక్రాటికథ

మాదిరెడ్డి సులోచన

భారతం అనగానే వేదవ్యాసుడు వ్రాసినదాన్ని ఈవిడ రాయటం ఏమిటని విసుక్కోకండి, నేను రాస్తున్నది మన భారతం, శ్రీమతి గాంధీ పరిపాలించే రత్నగర్భను గూర్చి.

భారతదేశంలో మధ్యతరగతి ప్రజలకు దగాపడి పరువు కాపాడుకోవాలని పరాయి జరిగే న్యాయాలు చూసి, సంతోషించి, దేశం వెళ్ళి ఓ అయిదారు సంవత్సరాగా

విశ్చింతగా అంటే, కత్తీలు, కుర్యాలు, మోసాలు, వేషాలు, అరాచకాలు, ఆచరణ లేని ఆదర్శాలకు దూరంగా ఉండి సుఖపడి పోయింది శారద, శారదకు సెంటిమెం ట్లున్నాయి. 'ఏదేశ మేగినా యెందు కాలి డినా' అనే చరణం గుర్తుంచుకున్న చాద స్తపు ఇల్లాలు. మావాళ్ళు, మీవాళ్ళు అంటూ భర్త మెదడు తొలచి, పోరి మాతృ దేశం వచ్చింది. ఏమాట కామాటే చెప్పు కోవాలి. కొందరి మొగవారిలా చలపతి కూడా భార్య కన్నీటికి కరిగిపోయే మనిషే


మాతృదేశంపై యెన్నెన్నో ఆశలు పెట్టుకుని, కన్నతల్లి ఒడిలోకి వెడుతున్నా మన్న సంతోషంతో వచ్చినవారికి, మాతృ దేశం సవతల్లిలా దర్శన మిచ్చింది. సవ తల్లంటే, ఈమధ్య ఏదో సినిమాలో చూశామే జమునను - అలాంటి సవతల్లి కాదు. అచ్చు బాలనాగమ్మ కథలోని మాణి క్యాల దేవిలాంటి సవతల్లి, సూర్యకళ లాంటి సవితల్లి దంపతు లిద్దరూ తోలు చెప్పులు, రబ్బరు చెప్పులు అరిగేదాక, విదే శాలలో సంపాదించిన డబ్బు కరిగేదాక ఆఫీసుల చుట్టూ తిరిగారు. అసలు సంగతి చెప్పనే లేదు కదూ, తోకముందు, తల వెనుక్కు చేసి చెప్పటం నూతన విధానము, మరేం బెంగపెట్టుకోకండి ఆ ఇద్దరు దంప తులు సాక్షాత్తు విద్యాశాఖలో ఉపాధ్యాయు లుగా పనిచేస్తూ, ప్రభుత్వము వద్ద 'లీవ్' పొంది వెళ్లారు,

"అయ్యో నా పరిస్థితి ఇది " అని చెబితే పుట్‌బాల్‌ని తన్నినట్టు తన్నారు. డి. ఇ ఓ ఆఫీసుకు వెడితే, డి. పి. ఐ, కి అన్నారు. డి. పి. ఐ కి వెడితే మినిష్టరీకి వెళ్ళమన్నారు. అక్కడికి వెడితే మళ్ళీ డి. ఇ. ఓ కి వెళ్ళమన్నారు. ఈ ఆఫీసులచుట్టూ తిరిగినన్ని సార్లు, ఏ మందిరం చుట్టు తిరి గినా, రాతిదేవుడు కరిగి, కన్నీరుగా పారి కనికరించే వాడేమో! మన అధికారులు మాత్రం పోతపోసిన విగ్రహాల్లా కుర్చీ లలో కూర్చుని, యెదుటి కుర్చీ వచ్చిన వాడికి కాదు, నా హోదా తెలుపటాని కన్నట్టు, అచ్చు ఇంగ్లీష్‌లోనే మాట్లాడు తారు. ఈ ప్రదక్షిణలు జరుగుతుండగానే, సలక్షణంగా ఆంధ్రోద్యమము ప్రారంభము అయింది దాంతో దంపతులు ప్రదక్షిణలు ఆపి విశ్రాంతి తీసుకున్నారు. రేపు అన్నది అతి భయంకరంగా కనిపించింది. కూర్చుని తింటే కొండలు కరుగుతాయే అదే తరు ణంలో ఓ మిత్రుడు, మంచి వార్త చెప్పి వారికి ఉపశమనము కల్గించాడు, ఏదో కాలేజిలో ట్యూటర్ పోస్ట్ ఖాళీగా ఉందట. టెంపరరీట "టెంపరరీ అయినా నష్టం ఏముంది? లేనత్తకంటే గుడ్డి అత్త నయ మన్నారు."

మిత్రుల సలహా సబబు అయిందే, కాలేజివారు కోరిన అర్హతలూ,యోగ్యతలూ శారదకే ఉన్నాయి. ఆమె అప్లై చేసింది కాలేజిలోని అధ్యాపకులనంతా ఆమె యెరు గును. ఈ వార్త విన్న మరో మిత్రుడు నవ్వాడు "ఇంటర్‌వ్యూకు యెందుకు వెడతారు?"

"ఏం?"

"మీ కింకా తెలియదా? స్వతంత్ర భారతం రజతోత్సవ సందర్భంలో కొన్ని పదాలకు నిర్వచనం మారింది.




ఇంటర్వ్యూ —ఒక వ్యక్తిని నల్గురు వ్యక్తులు జూలో జంతువుతో కాలక్షేపం చేసినట్టు చేయటం. (అప్పటికే కాండిడేట్ సెలెక్ట్ అయ్యాడు కాబట్టి).

విప్లవము.—నీ కున్నది పంచిపెట్టు (గొంతు చించుకుని) నా కున్నది దాచుకుంటాను మనవలకు, మనవరాళ్ళకు (రహస్యంగా).

విశాలభావం —నీ భార్య షేక్ హాండివ్వాలి, నా భార్య పరదాలో ఉండాలి.

భాషాభిమానం —ఆంగ్లంలో తెలుగు భాషను పొగడాలి, తెలుగు మాట్లాడే వారిని చిన్నచూపు చూడాలి

"అబ్బబ్బ ..ఇకచాలు బాబూ"అన్నది శారద నవ్వుతూ.

"సోషలిజమ్, ఆదర్శం మిగిలి పోయాయి..."

"తరువాత వింటాను" అన్నది. దేశంలో జరిగిన అభివృద్ధి శారద చూడ దలుచుకో లేదు.

టంచన్‌గా పదిగంటలకుఇంటర్వ్యూకు వెళ్ళింది ఓ పదిమంది కనిపించారు, అందరి చేతుల్లో సర్టిఫికెట్లు వగైరా కనిపించాయి కాబట్టి అభ్యర్థులే అనుకుంది.

"ఇలా రండి" ఓ తెలిసిన ముఖం పిలిచింది పక్కకు.

"ఏమిటండీ?"

"ఇంటర్వ్యూకే వచ్చారా?" రహస్యం అన్నట్టు అడిగింది.

ఆమె శారదకు బి.ఏ. లో క్లాసుమేటు. ఇప్పుడా కాలేజిలో క్లర్కుగా పనిచేస్తుంది.

"అవును. తప్పు కాదే." అన్నది శారద.

"అబ్బ తప్పని అనటం లేదు. ఆ పోస్టుకు కాండిడేట్ నిర్ణయింపబడే ఉంది. ఇది నామినల్ ఇంటర్వ్యూ."

''యెవరయినా మినిష్టర్ కూతురా?''

''మన లెక్చరర్‌లు మినిష్టర్‌లకు తీసి పోలేదు. ఒక లెక్చరర్ గారి మరదలట'' అని యెవరన్నా చూస్తున్నారేమో నని అటు, ఇటు చూచి వెళ్ళిపోయింది. శారదకు పౌరుషంలాంటిది వచ్చింది. వారు ఏమడుగుతారో చూద్దాం, అని ఉండి పోయింది.

తన పేరు రాగానే వెళ్ళి అడిగిన వాటికి జవాబులు చెప్పింది. అంతా పరిచయస్తులే కదా ఆమెకు బాగా తెలుసు, కాకాలతో హోదాల్లో ఉన్నారే తప్పితే అందులో ఏ ఒక్కరూ తనకంటే అర్హతలు, యోగ్యత లున్నవారు కారని. శారద ఆశించని విధంగా మర్నాడు ఆమెకో ఉత్తరం వచ్చింది. 'ఏకగ్రీవంగా నిన్నే యెన్నుకున్నాము. సోమవారమునుండి పనిలో చేరవచ్చు.'అని ఉంది. ఆమె ఉత్సాహము అంతా ఇంతా కాదు, చలపతి వచ్చేవరకు ప్రాణాలు బిగబట్టి ఇంట్లోకి బయటికి తిరిగింది 'అబ్బ ఏం మనిషీయన ఏదయినా సంతోషవార్త చెబుదాం అంటే మాయం అవుతారు. ఆఫీసులన్నీ మూసే ఉన్నాయి కదా ' విసుక్కుంది. ప్రక్కవారితో చెబితే 'మీ కెందుకండీ ఉద్యోగం' అంటారు. ఫారిన్ వెళ్ళగానే మనల్ని మెచ్చి కొట్లు, లక్షల రూపాయలు ఇస్తారని వారి ఆలోచన. మనవారి ఊహలు చంద్రమండలము దాటుతున్నా, ఆలోచనలు మాత్రం అట్టడుగునే ఉన్నాయ్ 'మీ కెందుకు ఉద్యోగం' అనిపించుకో లేక ఊరుకున్నది. సాయంత్రం నిట్టూరుస్తూ వచ్చాడు చలపతి.

''మన ప్రభుత్వానికి బుద్ధి లేదు.''

''మనకున్నదా? ఉంటే హాయిగా ఉన్న ప్రాణం కష్టపెట్టుకుంటూ ఈ ఊరు వస్తామా?'' అన్నది శారద.

''రేపు వెళ్ళి ప్రభుత్వానికో సలహాదారుడు వచ్చాడుగా అతన్ని కలుస్తాను.''

''నాకా ట్యూటర్ ఉద్యోగం వచ్చింది. నీతి, నిజాయితీ ఇంకా నిలిచే ఉందండీ'' సంతోషంగా చెప్పింది.

''నాకు కనిపించడం లేదు ''

''నేను కాస్త సన్నగా ఉంటే మీకు కనిపించేదాన్నే కాదు, అవ్వా అందరూ యెంత భయపెట్టారు ఇంటర్‌వ్యూలో సరియైన జవాబులు చెప్పక, లేనిపోని పుకార్లు పుడుతాయి '' శారద ధీమాగా జవాబు చెప్పింది పూర్ లేడీ, తన అర్హత చూచి ఇస్తున్నారని భ్రమ పడింది

''ఏమిటండీ, శారదగారూ, చాలా సంతోషంగా ఉన్నారు?'' కొందరు స్నేహితులు వచ్చారు వాళ్లేదో ప్రోగ్రాము పెట్టుకున్నారు దాంట్లో శారదను పాడమని కోరారు శారద అడపా, దడపా రేడియోలో పాడుతుంది ఆ రేడియో స్టేషన్‌లో కూడా భారతదేశంలో ఉన్నన్ని పాలిటిక్స్, కులతత్వము. వాళ్ళు పిలిచేది సంవత్సరాని కోసారి ఇచ్చే రెమ్యూనరేషన్ రిక్షా చార్జీలకే సరిపోతుంది 'పాట పాడి సంపాదిస్తున్నా ఉద్యోగం యెందుకు అంటారు అతి తెలివిపరులు స్నేహితులు అసలు విషయము తెలుసుకుని పార్టీ ఇచ్చేదాక వదలలేను. మరు రోజు చక్కగా ముస్తాబై కాలేజికి వెళ్ళింది. అది కాలేజిలా

లేదు కురుక్షేత్ర నాటకంలో, ధృతరాష్ట్రుడు భీమున్ని చంపాలని, స్తంభం విరిచిన సీన్‌లా ఉంది

"ఏం జరిగింది" శారద అక్కడున్న ప్యూన్‌ను అడిగింది

"మొన్న జరిగిన ఇంటర్వ్యూ బోగస్ అంటున్నారమ్మా పిల్లలు అల్లదేం తప్పులే, సుందరం సార్ ఎగదోసిండు"

"సుందరం సారా? ఆయ నెవరు"

"ఆయన ఇక్కడ పనిచేస్తాడు? అమ్మా ఆయన మరదలికి రావాలని పెళ్ళి చేసుకుంటాడని అంటారు

శారదకు బుస్సున రోషం ముంచుక వచ్చింది

' విద్యార్థులకు అంత అనుమానముంటే వాళ్ళముందే కాని స్తే పోలే ఇంటర్వ్యూ '' స్ప్రింగ్‌డోర్ తీసి, ప్రిన్సిపాల్ గదిలోకివెళ్ళి అదేమాట అన్నది అక్కడ


# ఆల్ ఇండియా పాప్యులారిటీ పోటీ

## ప్రవేశ రుసుములేదు' మీరు తప్పక బహుమతిని పొందగలరు:

సహాయము కొరక నమూనా

మొత్తం 27

| | | |
|---|---|---|
| 8 | 7 | 12 |
| 13 | 9 | 5 |
| 6 | 11 | 10 |

మొదటి బహుమతి రాజ్ దూత్ మోటారుసైకిలు లేక టెలివిజన్ సెట్, రెండవ బహుమతి ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమాటిక్ కెమేరా, మూడవ బహుమతి (100) రు 290/- విలువగల టోయో జపాన్ మోడల్ 3 బాండ్ల ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ సగం ధరకే! నాల్గవ బహుమతి మా ఆఫీసుకి చేరిన మొట్టమొదటి ఎంట్రీకి ఒక టేబిల్ ఫాన్

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది

6 (ఆరు) నుండి 14 (పదునాలుగు) వరకు గల అంకెలను ఖాళీ గదులలో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా 30 (ముప్పై) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పూరించవలెను ఎంట్రీలు పంపుటకు సాదా కాగితము ఉపయోగించవలెను బహుమతి గెలిచినవారు పోస్టేజి, పాకింగ్, లైసెన్సు ఫీజులు చెల్లించవలెను ఎంట్రీలు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని పంపవలెను ఫలితముల కొరకు 40 పైసల స్టాంపులు పంపవలెను

ముగింపు తేది 29-11-74 ఫలితముల తేది 30-11-74

**Director, NATIONAL PHILIFS (MJM-30)**

**P O Box No 1565, Delhi-6**

ఇంటర్వ్యూ కమిటీ మెంబర్స్ కూడా ఉన్నారు

"అదే వీళ్ళకు నచ్చ చెబుతున్నాము, అతని పిచ్చిగాని ఆ పిల్ల రెండో స్థానము కూడా ఆక్రమించలేదు" ఒకరు అన్నారు

"ఆక్రమించ లేదనే కాదయ్యా విద్యా స్థలను రెచ్చ గొట్టింది" ఇంకొకతను అన్నాడు

"మీరు నాల్గురోజులు ఆగి రండమ్మా కాలేజి అడ్వయిజరీ కమిటీని కనుక్కుంటాను అది కాక ప్రభుత్వ అనుబంధ కళాశాల, వైస్ చాన్స్లర్‌కు కూడా తెలుపుతాను" అన్నాడు ప్రిన్స్‌పాల్ సరేనని శారద బయటికి వచ్చేసింది బయట నిలబడి వీరిసంభాషణ అంతా వింటున్న సుందరం, పళ్ళు పట, పట కొరికాడు

"నా కొలీగ్స్, నాకు అవసరమైనప్పుడు సాయము చేస్తానని మాటిచ్చి మరిచిపోయి, యోగ్యతలు, అర్హతలు అంటారా అదీ, చూస్తాను" చర, చర తన గదికి వెళ్ళాడు ఆలోచనలో పడ్డాడు సుందరం యోగ్యత, అర్హత అంటే అనుకే ముప్పు అతనికి బ్రహ్మాండమైన ఆలోచన తట్టింది అతని ముఖం కలువ రేకులా విచ్చుకుంది 'హాంబేహాల్వా'కి వెళ్లి ఓ కె జి మంచి కలాకండ్ పేక్ చేయించాడు, నాల్గు గజాల కదంబ మాల కొన్నాడు, సరాసరి కాలేజి కార్యదర్శి ఇంటికి వెళ్ళాడు గంగా, భాగీరధీ సమానురాలయిన, కార్యదర్శి శ్రీమతి చేతికిచ్చి, సాష్టాంగ నమస్కారం చేశాడు

"శ్రీఘమే కల్యాణ ప్రాప్తిరస్తు" అన్నది ఆమె

"ఆయన లేరా అమ్మా?"

"అలా వాక్కు వెళ్ళి నట్టున్నారు, కూర్చో నాయనా




# శ్రీ బాలాజీ వైద్యశాల

డా॥ పి. కుమారస్వామి దేవర

ట్రావెలర్స్ బంగాళారోడ్, ఫోన్ : 551, తెనాలి (ఏ.పి.)

బ్రాంచి: 9-D, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట, సంభోగ కాలమందు అకస్మాత్తుగా కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక దోస్‌తో ఎన్నడూ కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది) స్వప్నస్థలు, కుష్ఠు - బొల్లి, చర్మ వ్యాధులు హెర్నియా (గిలక), పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. ఉబ్బసం, క్షయ, ఆయాసం, దగ్గులకు ఉచిత వైద్యం. రండి.

వరిబీజము (బుడ్డ), హెర్నియా, మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండ బాగు చేయబడును, స్వయంగా వచ్చి సంప్రదించవలెను.

కూర్చున్నాడు. చుట్టూ కలయ చూశాడు

"ఏమిటి బాబూ అలా చూస్తున్నావ్?"

"ఇల్లెంత నీటుగా పెట్టారండీ మీరు రోజూ మా అమ్మతో మీ మాటే అంటా నండీ మీరు ఆ రోజు పెట్టారే పాల కాయలు, అమ్మ పాతిక సార్లయినా చేసింది కుదర లేదు," అన్నాడు. అలాగే వారి పిల్లల గుణ, గణాలు పొగిడాడు, కుక్క విశ్వాశాన్ని పొగిడాడు ఇంతలో కార్యదర్శిగారు రానే వచ్చారు

"నమస్కారం సర్"

"నమస్కారం ఏమోయ్ లెక్చరర్ వయ్యాక రావటం ఇదే ఏమిటి విశేషం" కూర్చున్నాడు.

"ఏదో దమ దర్శనము చేసుకుందా మని" నసిగాడు యెవరో రావటం, పోవ టం రాత్రి తొమ్మింది అయింది

"మీతో చిన్న విషయం చెప్పాలని వచ్చాను సార్" విషయమంతా చెప్పాడు "ఆవిడకు ఉద్యోగం చెయ్యాల్సిన పని లేదు విదేశాలలో సంపాదించుకు వచ్చారు, రేడియో ఆర్టిస్ట్"

"అబ్బా, చాల్లేవయ్యా ఫారిన్ ఉద్యోగం కంట్రాక్టర్ పని అనుకున్నావా?డబ్బు సంపాదించినా, మానివాపనికి మాలిన డాబు సంపాదిస్తారు ఇంతకూ ఏమిటంటావ్?"

"ఏం లేదు సార్ మా మరదలికి " నసిగాడు

"ఆ ఉద్యోగం రావాలంటావు, అవునా?"

"మరేనండీ మీరు చక్రం అడ్డువేస్తే వచ్చి తీరుతుంది"

తన దగ్గరకొచ్చిన ఫైలు తిరగెయ్య సాగేడు

"అది కాదు సర్, తను ప్రభుత్వ ఉద్యోగినని ప్రకటించు కుంది కదా. థ్రూ ప్రాపర్ చానల్ పంపాలా వద్దా డైరెక్ట్గా ఇంటర్వ్యూకు యెలా వస్తుంది?"

అతను ఫైల్ మూసి ముఖం చిట్లించాడు సుందరం హడలి పోయాడు

"నేను చక్రం అడ్డు వేసినా, నీకేం లాభమయ్యా! నీ మరదలు మూడో స్థాన ములో వుంది"

"సార్ సార్ మిమ్మల్ని నమ్ము కున్నాను ఆ సెకెండ్ కాండిడేట్ సంగతి నాకు వదిలేయండి" కన్నీరు నింపాడు. కాళ్లు పట్టుకుని అభయము తీసుకున్నాడు.

* * *

శారద గర్వంగా, ఠీవిగా ప్రిన్స్పాల్ గదిలోకి వెళ్ళింది అతను అలిగిన అల్లుడి పోజులో దర్శనం ఇచ్చాడు

"సారీ, మిసెస్ శారదా ఇదిగో కమిటీ తీర్మానం" ఫైల్ ఆమె ముందుకు జరిపాడు

మిసెస్ శారద థ్రూపాపర్ చానల్ అప్లై చెయ్యనందున, ఆమె ఇంటర్వ్యూ. అప్పాయింట్మెంట్ ఆర్డర్ కేన్సిల్ చెయ్యబడింది తరువాత అభ్యర్థిని ఆ స్థలంలో, అప్పాయింట్మెంట్ చెయ్యాలి అభ్యర్థి రాని పక్షంలో ఆ తరువాత ఎన్నిక అయిన అభ్యర్థిని ఎప్పాయింట్ చెయ్యాలి

"ఇదేం తమాషా సర్?" శారదకు కోపము వచ్చింది

"ఇందులో నేను నిమిత్తమాత్రుడిని?"

"అవును నా బయోడేటా అంతా

చూడలేదా? అప్పుడే అభ్యంతరం తెల పొచ్చుగా'' ఓ నాల్గు దులిపి శారద బయ టికి వచ్చింది ఆమెకు చాలా అవమా నంగా వుంది తెలిపిన స్టూడెంటు కని పిస్తే టీ తాగుదామని కాంటీన్‌కు వెళ్లారు

''నా మాట వినవయ్యా వెధవ ట్యూటర్ పోస్ట్ యెందుకు ఒక్క నెల గడువు ఇవ్వు నీకు లెక్చరర్ పోస్ట్ ఇప్పి స్తాను ఆ పోస్ట్ మా మరదలకి ఇప్పించ వచ్చు అంటావేమో, నీకున్న క్వాలిఫ కేషన్ ఏదీ? '

''అది కాదు సార్, ఈ కాలంలో జాబ్ దొరకటం చాలా కష్టం '

''కాదంటున్నానా, ఈ టెంపరరీ పోస్ట్ నీకెందుకు? నీకు జె ఎల్ పోస్ట్ రాక పోతే నన్ను అడుగు ఇద్దరం ఒకే కాలేజిలో వుండాలని తాపత్రయము '' దూరంగా వెళ్లి పోయారు ఇద్దరు మొగవారు

''వాళ్ళు నీకు తెలుసా?'' శారద స్టూడెంటును అడిగింది

''అతను సుందరం సార్ కొంచెం పొట్టిగా వున్నాడే అతను ''

''తెలుసు, మొన్న నాతోపాటు ఇంటర్ వ్యూకు వచ్చాడు ''

''అంతే కాదు మీ తరువాత రెండవ వాడుగా ఎన్నిక అయింది అతనే ''

ఇందాకటి సంభాషణ అర్ధం ఐంది శారదకు

''ఇతను అడగ్గానే, యెంత స్టూడెంట్ అయితే మాత్రం తన జాబ్ వదులు కుంటాడా?''

''అందుకు సందేహము వద్దు మేడమ్ ఇదంతా మ్యూచ్యువల్ అండర్ స్టాండింగ్. యెంతవరకు నిజమో,కొందరు స్టూడెంట్స్ చెబుతారు, ఇతను పరీక్ష కంటే పదిహేను నిముషాలు ముందుగా, సీల్ తీసి పేపర్లు చూపాడని, జవాబులు రాసిచ్చాడని

''నిజమా!'' బాధగా ముఖం పెట్టింది శారద.

''మీరేం బాధ పడకండి మేడమ్ ఇంత కంటే మంచి ఉద్యోగం వస్తుంది మీకు ''

''నాకు రాదని చింత లేదు ఇంకా కొన్నాళ్ళు రాకపోయినా బ్రతికే శక్తిఉంది నా స్థలంలో అత్యవసరమైన అభ్యర్ధు లున్నా వారికింతేగా జరిగేది. ఈ ఎంగిలి కూటికి ఆశించడం యెప్పుడు మరిచి పోతాం మన దేశంలో ''

''అది ఇప్పట్లో జరగదేమో మేడమ్. ఆ అమ్మాయి కన్నా ఆత్మాభిమానము ఉండవద్దా?''

''ఆ అమ్మాయికి తెలుసో లేదో ''

''యెందుకు తెలియదు మేడమ్, ఆమె తండ్రికి కూడా తెలుసు ఈ అపాయింట్ మెంట్స్‌నే కేన్సిల్ చేద్దాము అనుకున్నారు సెలెక్షన్ కమిటీలో వున్నవారు వాళ్లంతా కాళ్లా వేళ్లా పడి '' శారద ఆశ్చర్యంగా చూచింది ఆ అమ్మాయి తండ్రి కాళ్ళా వేళ్లా పడ్డాడని కాదు ఆఫీసు రహస్యా లన్నీ విద్యార్ధులకు తెలుసే, అని బిల్ చెల్లించి బయటికి వచ్చారు శారద మన సంతా చేదు మింగినట్టు ఉంది విద్యా వంతులే ఇలా ఉంటే దేశం ఎక్కడికి పోతుంది, అధోగతికా, ఉన్నతికా? 'ధ్రూ

ప్రాపర్ చానల్ రాలేదు అన్న కారణం చూపి, ఒక అర్హత గల అధ్యాపకురాలిని మూల పడవేయటం యెంత హాస్యాస్పదం! ఈ మధ్య అమెరికా వెళ్లి రావటం, సెటిల్ అవుతామని చెప్పకోవటం గొప్ప అయిపోయింది అని కొందరు అంటారు గొప్పకోసం కాదు, వేషాలు, మోసాలు తెలియని శారదలాంటి ముక్కుసూటిగా పొయ్యేవారిని ఆదరిస్తుంది అమెరికా ప్రజలు, ప్రభుత్వము కళ్లు తెరిచేది యెప్పుడో! విద్యాసంస్థలు పూర్తిగా వ్యాపార సంస్థలుగా మారాయి

"ఏం శారదా, అప్పుడే వచ్చేశావు" చలపతి ప్రశ్న

"ఒకవేళ అక్కడ ఆ ఉద్యోగం నాకే వచ్చినా చెయ్యలేనేమోనండీ" అన్నది శారద ఇప్పుడామె ముఖంలో విచారం లేదు తృప్తిగా ఉంది ★


అశోక

# ఆంగ్లేయబోధిని

పిన్నలు, పెద్దలు ఆంగ్లము రానివారు మా ఆంగ్లేయబోధిని సహాయంతో 30 దినములలో ఆంగ్లము నేర్చుకొనవచ్చును వెల రూ 10/-

# తమిళ్-తెలుగు స్వబోధిని

తమిళభాష రానివారు మా తమిళ-తెలుగు స్వబోధిని సహాయంతో 35 దినములలో తమిళం నేర్చుకొనవచ్చును వెల రూ 3/-

# హిందీ-తెలుగు స్వబోధిని

హిందీ భాషను అతి సులభముగా అందరు 30 దినములలో హిందీ-తెలుగు స్వబోధినిద్వారా అతి త్వరలో నేర్చుకొనవచ్చును వెల రూ 4/-

పై వాటికి పోస్టేజి అదనము.

బాలసరస్వతీ బుక్ డిపో (ఫోన్ 29868) మద్రాసు 600 001